నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 15, జులై 2024




## కోట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించిన భక్తులు




# మద్యం బాబులకు తప్పని

# క్యూఆర్ కష్టాలు...

- వైన్ షాప్ లో కనపడని డిజిటల్ చెల్లింపులు
- యదేచ్ఛగా దోచుకుంటున్న వైన్ షాప్ దళారులు

2 లో..

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఈ రోజుల్లో ఇంటింటికీ కూరగాయలు అమ్మే గ్రామీణ మహిళల నుంచి మొదలు.. వీధి చివర ఉన్న చిన్న దుకాణాలు సైతం డిజిటల్ చెల్లింపులను అంగీకరిస్తున్నాయి. అందరూ ఫోన్ పే లేదా గూగుల్ పే లేదా పేటియం వంటి డిజిటల్ మధ్యమాల ద్వారా డబ్బు లావాదేవీలు లనూ జరుపుతున్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యు పి ఐ ) సిస్టమ్‌ల ప్రవేశం ఎంతగానో ఉంది కాబట్టి దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలలో కూడా డిజిటల్ లావాదేవీలు చేయవచ్చు. 2020లో రూ 2,550 కోట్ల డిజిటల్ లావాదేవీలు చేసింది. ఈ లావాదేవీల సంఖ్య పరంగా భారతదేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలిపాయి. మనలో చాలా మంది నగదు తీసుకువెళ్లడం మానేశారు. డిజిటల్ లావాదేవీలపై ఆధారపడటం చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగూడెం పట్టణంలో సుమారు పదికి పైగా వైన్ షాపులు ఉన్నాయి. వీటిలో ఎ ఒక్క షాప్ కి డిజిటల్ మధ్యమాల ద్వారా చెల్లింపులు జరగడం లేదు. మద్యానికి వచ్చే వారిలో 70 శాతానికి పైగా నిత్యం ఆన్‌లైన్ చెల్లింపులపై ఆధారపడిన వాళ్లే ఉన్నారు. ఈ క్రమంలో సిబ్బంది ఆన్‌లైన్ పేమెంట్ లేదు పూర్తిగా నగదు ద్వారానే అమ్మకాలు జరుపుతూ డబ్బులు చెల్లిస్తే మద్యం ఇస్తామని చెబుతుండటంతో చాలామంది గొడవ పడుతున్నారు.




## గోదారి వరదలపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-గోదారి వరద ముంపు లోతట్టు ప్రాంతాల ప్రజల ను ముందు గానే పునారావాస కేంద్రాలకు తరలించాలి...
-అధికారులు గోదారి వరదలపై నిర్లక్ష్యం వహించరాదు...
-ఎప్పటికప్పుడు గోదావరి వరదల పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అలర్ట్ చెయ్యాలి...
-కూనవరం రోడ్డులో నూతనంగా నిర్మాణ దశలో ఉన్న కరకట్ట పనులు వేగవంతం చేయాలి...
-వర్షాకాలం సీజనల్ నేపథ్యంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండ చర్యలు చేపట్టాలి..
- ప్రజా ఆరోగ్య పై ఆజాగ్రత్త ఉండరాదు సంబంధిత వైద్య అధికారులకు ఆదేశాలు...
-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...



2 లో..



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-గోదావరి వరద ముంపు కు గురికానున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందు గానే ఎత్తయిన ప్రదేశాలకు తరలించాలని ఎప్పటికప్పుడు గోదావరి ఉధృతను గమనిస్తూ ప్రజలకు తెలియచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు... ఆదివారం భద్రాచలం లో పర్యటించిన కలెక్టర్ ముందుగా గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి వరద నీటిమట్టాన్ని పరిశీలించారు.. భద్రాచలం పట్టణం లో వరద ముంపుకు గురికానున్న లో తట్టు ప్రాంతాల కాలనీలు, విస్తా కాంప్లెక్స్, కూనవరం రోడ్డు లో నూతనంగా నిర్మాణంలో ఉన్న కరకట్టను ఆయన స్వయాన పరిశీలించారు...

## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

-కలెక్టర్ జితేష్ వి . పాటిల్




## నిరంకుశంగా వ్యవహరించిన ఎన్ డిఏ ప్రభుత్వం



# గోదారి వరదలపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి







అనంతరం ఆయన మాట్లాడారు... ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుండడంతో గోదావరి నీటి మట్టం భద్రాచలం వద్ద పెరిగే అవకాశం ఉందని కనుక ప్రభుత్వ యంత్రాంగం అలర్టుగా ఉండాలని అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు... వర్షాకాలం సీజనల్ నేపథ్యంలో అంటు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని కనుక ప్రజా ఆరోగ్య పై దృష్టి పెట్టాలని సంబంధిత వైద్యాధికారులకు ఆదేశించారు. ప్రైమరీ ప్రాథమిక కేంద్రాలలో పని చేసే డాక్టర్లు స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు.. భద్రాచలం పట్టణ%శీ%లో పలు కాలనీలలో చేరిన వరద నీరు నిల్వ ఉండకుండ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, విస్తా కాంప్లెక్స్ లోని వరదలకు చేరిన నీటిని నిలువ ఉండకుండ గోదావరిలోకి తిరిగి పంపించే పంపింగ్ మోటార్లను , సంబంధించిన పరికరాలను పరిశీలించి, గోదావరిలోని వరద పరిస్థితులను సిడబ్ల్యుసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఇరిగేషన్ ఇంజనీర్ అధికారులు అమర్చిన మోటర్ల ద్వారా నీటిని గోదావరిలోకి వదిలివేస్తూ ఉండాలని, అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు సంబంధిత సెక్టరల్ ఆఫీసర్లు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా గోదావరి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అన్ని ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు.అనంతరం విస్తా కాంప్లెక్స్ పక్కన ఉన్న డ్రైనేజీ పరిసరాలను ఆయన పరిశీలించి డ్రైనేజీలో చెత్త పేరుకు పోకుండ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు ఆదేశించారు.. భద్రాచలం పట్టణ%శీ% లో డ్రైనేజీలలో చెత్త ,లేకుండ నీరురోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు.అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను ఆయన సందర్శించి, కరకట్ట నిర్మాణం పనులు ఎంతవరకు జరిగినది అనే విషయాన్ని సంబంధిత ఈఈ రాంప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకొని గోదావరి వరద ఉధృత పెరగకముందే కరకట్ట నిర్మాణం పనులు ఏగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలో సేకరిస్తున్న తడి ,పొడి చెత్త వేరువేరుగా సేకరించి తరలిస్తున్న డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు.. అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి భక్తులు నిత్యం వస్తుంటారని ప్రజలు పడవేసే చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్,భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఆర్ ఐ నరసింహారావు , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాబులకు తప్పని క్యూఆర్ కష్టాలు...

దీంతో కొందరి వద్ద నగదు తీసుకుని మద్యం ఇస్తున్నారు. మిగతా వాళ్లేమో ఇతరుల ద్వారా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లింపులు చేస్తున్నారు. దీనికి రూ 10 లు కమీషను ఇస్తుండటం గమనార్హం. నగదు చెల్లింపులను ఆప్షన్‌గా పెట్టి ఇలా చేయడంపై మందుబాబులు మండిపడుతున్నారు. ఇప్పుడు అక్కడ డిజిటల్ చెల్లింపు ప్రారంభిస్తారా అనే ప్రశ్న తలెత్తుతుంది..? మద్యం దుకాణాలను నగదు రహితంగా మార్చాలని మద్యం ప్రియులు డిమాండ్ చేశారు. నగదు రహితంగా మారడం వల్ల అధిక ధరల అమ్మకాలు ఆగిపోతాయని, మద్యం షాపుల్లో గొడవలు వంటివి జరగకుండా ఉంటాయని రాబోయే రోజుల్లో ఈ దిశగా ఎక్సైజ్ అధికారులు ప్రమద్యం షాపుల్లో డిజిటల్ మాధ్యమం ద్వారా చెల్లింపులు జరపడం వలన నల్లధనం నిర్మూలనకి చెక్ పెట్టవచ్చుని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టం ప్రకారం రిటైర్మెంట్ ఇవ్వాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వి. అప్పారావు**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- సీఐటీయూ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల రిలే దీక్షలు 9వ రోజు కలెక్టర్ ఆఫీస్ పక్కన జరుగుతున్న రిలే దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు ప్రారంభించి మాట్లాడారు.అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టం ప్రకారం రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాల్సిన ప్రభుత్వం అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించాలనుకోవడం సరైన కాదన్నారు.మొదటి ప్రాథమిక విద్య అంగన్వాడి కేంద్రంలోని అందుతుందని వారు కూడా ప్రైమరీ టీచర్లతో సమానం అని సుప్రీంకోర్టు గ్రా డ్యూటీ కి అర్హులని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రాడ్యుటి చట్టం ప్రకారం రిటైర్మెంట్ అమలు చేయాలని, అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు.గుజరాత్ కర్ణాటక లాంటి రాష్ట్రాలలో గ్రాడ్యూటీ చట్టం ప్రకారం రిటైర్మెంట్ ఇస్తున్నారన్నారు. మీరు అడుగుతున్న న్యాయబద్ధమైన రిటైర్మెంట్‌ను ఈ ప్రభుత్వం ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని టీచర్స్ కు రూ2 లక్షలు, హెల్పర్స్ రూ 1లక్ష ఇస్తూ కొత్త జీవో జారీ చేయాలని ప్రతి నెల వస్తున్న జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని వాలంటరీ వాలంటరీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మీ న్యాయమధ్యమైనా ఈ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్షులు వెంకటమ్మ, కార్యదర్శి జి పద్మ జిల్లా అంగన్వాడి జిల్లా నాయకులు సారమ్మ, హేమలత, కుమారి, శ్రీలత, రిటైర్మెంట్ అయ్యేవారు దేవుని లక్ష్మి, ఎల్లమ్మ, సాయమ్మ, అనూసూర్య, రాజమ్మ, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొత్వాల

పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమతల్లి గుడి) లో అమ్మవారికి తెలంగాణా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా నూతనంగా నియమింపబడిన డిసిఎంఎస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేసారు. ఆదివారం దేవాలయంలో కొత్వాల ప్రత్యేక పూజలతో పాటు, దేవాలయం వేదం పండితులు ప్రత్యేక ఆశీర్వచనం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాలువాతో కొత్వాల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈఓరజనీకుమారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, దేవాలయం మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, డైరెక్టర్లు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, చింతా నాగరాజు, సంకా వెంకటరామారావు, కిలారు నాగమల్లేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, గంధం వెంగళరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు నందా నాయక్, తుమ్మల శివారెడ్డి, కోండం పుల్లయ్య, వై వెంకటేశ్వర్లు, దొప్పలపూడి సురేష్, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, పులి సత్యనారాయణ, గండు భరత్, పైడిపల్లి మహేష్, గంగుల నరేందర్ రెడ్డి, కాంట్రాక్టర్ రాంబాబు, బానోత్ బాలాజీ, మంగీలాల్, నాగారం కాలనీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు జిల్లా రైతాంగానికి అందించాలి

**-ముందు జిల్లా రైతాంగానికి సాగునీటి సౌకర్యం కల్పించాలి**

**- తర్వాతే ఇతర ప్రాంతాలకు తరలించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు జిల్లా రైతాంగానికి అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా రైతాంగం వర్షాధారంతో చిన్న చిన్న కుంటల సాగునీటి పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని.రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలో సాగు భూములను ప్రాజెక్టు నిర్మాణానికి వాడుకొని నిర్మాణం పూర్తి అయిన తరువాత జిల్లాకు సాగు నీరు ఇవ్వకపోవడం శోచనియమన్నారు.జిల్లా ప్రక్కనే వున్న గోదావరి నీటిని సీతారామ కాలువ ద్వారా జిల్లా రైతాంగానికి అన్యాయం చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం ద్వారా జిల్లా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. జిల్లాలో బీడు భూములుగా ఉన్న భూములకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ముందు జిల్లాలో ఉండబడిన బీడు భూములకు సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా సాగునీరు అందించిన తరువాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఒకే దఫాలో రూ 2 లక్షల రైతు రుణాలు మాఫీ చేయాలని, రైతులకు ఎరువులు, పురుగుమందులు సబ్సిడీ ద్వారా అందించాలని, రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు కరెంట్, బోర్లు సాగునీటి సదుపాయం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోత్ రావుజ, గోగ్గల ఆదినారాయణ, నిమ్మల మధు, ఊకంటి రవికుమార్, సోయం వీరస్వామి, ముదిగొండ రాంబాబు డిష్, కుంజా రామ్మూర్తి, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్, కీసరి వెంకట్రావు, పద్దం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశంగా వ్యవహరించిన ఎన్ డిఏ ప్రభుత్వం

**-పార్లమెంట్ సమావేశాలు సైతం అంతంత మాత్రమే**
**-ఏడాదిలో 135 రోజులు జరగాల్సిన సమావేశాలు 55 రోజులు జరిగాయి**
**-ఇండియా కూటమి బలంగా ఉంది... ఎన్ డిఏ ఆటలు సాగవు**
**- విలేకర్ల సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డి**







చుంచుపల్లి,సూర్య(మేయర్ న్యూస్) – కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం గత పార్లమెంట్ సమావేశాలు సక్రమంగా నిర్వహించలేదని, నిరంకుశ వైఖరి అవలంభించిందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి వ్యాఖ్యనించారు. ఆదివారం స్థానిక భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్నఅభివృద్ధి పనులను పరిశీలించిన అయన ఇక్కడి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎన్‌డిఏ కూటమి బలంగా ఉందని నెపంతో ఏడాదిలో 135 రోజులు జరగాల్సిన సమావేశాలు కేవలం 55 రోజులు మాత్రమే నిర్వహించి మామ అనిపించారన్నారు. అదే పూర్తిస్థాయిలో పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తే దేశం ఎదురుకొంటున్న అనేక సమస్యల పై కృహార్చలు జరిగే అవకాశాలు ఉండేవన్నారు. అయితే 18వ పార్లమెంట్ లో ఇండియా కూటమి బలంగా ఉండటం వల్ల పార్లమెంట్ సమావేశాలు సైతం సక్రమంగా జరుగుతాయన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తనకు కొత్తగూడెం నియోజకవర్గంలో 75 వేల ఓట్ల మెజారిటీని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిపించినందుకు పాదాభివందనాలు తెలిపారు. ప్రజలకు తన శక్తివంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, గోపాల్ రావు, కోనేరు సత్యనారాయణ, జేవిఎస్ చౌదరి, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, ఆకునూరి, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, మసూద్,రావి రాంబాబు, ఐఎన్టియూసి నాయకులు ఎండి. రాజాక్, పితంబరం, సోమిరెడ్డి, విప్లవ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నూతన న్యాయ చట్టలపై అవగాహన కల్పించిన ఎస్సై రాణా ప్రతాప్





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ నూతన న్యాయ చట్టాలపై ఆటో డ్రైవర్లు కు ఆదివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉంటామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని తెలిపారు. అతి వేగం ప్రణాంతకమని, పరిమితి వేగంతొ వాహనాలను నడపాలని అన్నారు. ఆటోల్లో ప్రయాణించే మహిళల పట్ల మర్యాదగా మెలగాలని, అమర్యాదగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు .అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాణా ప్రతాప్ కు ఆటో డ్రైవర్లు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దయానంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోత్వాల శ్రీనివాసరావు ను కలసిన మండల నాయకులు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన కత్వాల శ్రీనివాసరావును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ పట్టణంలోని కత్వాల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ కత్వాల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చిన్న శెట్టి యుగంధర్ మాట్లాడుతూ రాబోవుకాలంలో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశలో చేపట్టిన పదవి బాధ్యతలను ప్రజాసేవలో గడిపి ప్రజలకు సేవ చేసే దిశలో భవిష్యత్తు సాగాలని కోరారు డైరెక్టర్ కత్వాల శ్రీనివాసరావును కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ చిన్న శెట్టి సత్యనారాయణ, పానకాల సత్యనారాయణ,, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధులపై కనికరం చూపండి

**-ఆసరా సొమ్మును తిరిగి చెల్లించాలనే విధానాన్ని పునరాలోచనచేయాలి**

**-వృద్ధుల పెన్షన్ తిరిగి చెల్లించాలనే ఉత్తర్వులను రద్దు పరచుకోవాలి**



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీ వ్యాప్తంగా 42 మందికి ఇతర పెన్షన్ పొందుతూ 2017 నుండి ఆసరా పెన్షన్ పొంది న వృద్ధులు వితంతువులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ రూ 2000 లని వారు వాడుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని వృద్ధులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పునరాలోచించేసి, ఆ ఉత్తర్వులను రద్దు పరచుకోవాలని 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి ,ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కొంతమంది వృద్ధులు వితంతులు ఒక పెన్షన్ ఉండి రెండవ ఆసరా పెన్షన్ పొందుతున్నవారు ఇప్పటివరకు వారు వాడుకున్న రూ 1,72,900 పైచిలకల సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులతో వృద్ధులు, వితంతులు మానసిక ఆందోళన గురవుతున్నారని మునిగడప ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు ,వితంతువులు వారి కుటుంబ అవసరాల రిత్య, బిపి ,షుగర్ తదితర జబ్బులకు వచ్చిన రెండు వేల రూపాయలు ఖర్చు చేసుకున్నారని తిరిగి అలాంటి పేద,మధ్యతరగతి వారు డబ్బులు చెల్లించమంటే ఎలా చెల్లిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో కొంతమంది రెండో పెన్షన్ వద్దని స్వచ్ఛందంగానే గత కొన్ని నెలల నుండి పెన్షన్ తీసుకోవడం మానేశారని, కానీ వారు ఇప్పుడు గతంలో వాడుకున్న సొమ్ము మొత్తం తిరిగి చెల్లించాలని ఉత్తర్వులు అందించడంతో వారు ఆందోళన చెందుతున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ,జిల్లా అధికారులు ఇచ్చిన ఉత్తర్వులపై పునర్ పరిశీలన చేసి ఉత్తర్వులను రద్దుచేసి వృద్ధులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నిషేధ గుట్కా విమల్ పట్టివేత



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణపరిధిలో మెయిన్ రోడ్ లోని చర్చి ఎదురుగా ఉన్న సత్య నారాయణ కిరాణం, ఫ్యాన్సీ షాపులో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఆదివారం పోలీసులుతనిఖీ చేయగా నిషేధ గుట్కా , విమల్ ప్యాకెట్లు దొరికినట్లు ఇల్లందు సిఐ తెలిపారు. టుబాకో ప్యాకెట్లు సుమారు రూ 15 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆ గుట్కా అంబర ప్యాకెట్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. యజమాని భరత్ పైన కేసు నమోదు చేసినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

**–కలెక్టర్ జితేష్ వి . పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# చంద్రుగొండ ఎస్సైగా గంజి స్వప్న బాధ్యతలు స్వీకరణ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సైగా గంజి స్వప్న బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వీఆర్ లో ఉన్న గంజి స్వప్న చంద్రుగొండ కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మాచినేని రవి విఆర్ కు బదిలీ అయ్యారు. ఆదివారం పోలీస్ స్టేషన్ లో ప్రస్తుత ఎస్సై మాచినేని రవి తన బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యి ఆమెకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించిన భక్తులు



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలోని భక్తులు గ్రామ దేవత కోట మైసమ్మ తల్లి కి ఆషాడం బోనాలను సమర్పించారు.ఆషాడ మాసంలోని మొదటి ఆదివారాన్ని పురస్కరించుకొని గ్రామ పెద్దలు మహిళలు డప్పు వాయిద్యాలతో పెద్దఎత్తున బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి పూజలు చేసి బోనాలు సమర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేసారు.



# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– ఉద్యమకారులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకులు ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అప్పటి రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం జరిగిందన్నారు.అదే సమయంలో తమపై పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు చేయడం జరిగిందన్నారు.అయినా కూడా ఎక్కడ తలొగ్గకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు అవుతున్న కూడా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పిందన్నారు. ఆ మాట ప్రకారం ఉద్యమకారులకు ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేయాలి. ఉద్యమకారుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే ముఖ్యంగా ఉద్యమం సమయంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించి పోలిస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు కావడం జరిగిందన్నారు. కానీ అలాంటి వారిని గుర్తించకుండా నేడు ఉద్యమకారుల ముసుగులో ఉద్యమానికి సంబంధంలేని కొంతమంది తానే ఉద్యమకారులమంటూ చలామణి అవుతున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.. ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు మండలంలో జేఏసీగా ఏర్పడి ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గాదె లింగయ్య, రామిశెట్టి సైదయ్య, షేక్ జాఫర్, శ్రీరాములు రమేష్, చల్లపల్లి రాజా, ఆకుల శ్రీను, గుగులోత్ రమేష్, సుంకర రామారావు, జల్లెల రాము, యాకయ్య, నాబీద్, అన్వర్, సులంగం శ్రీను, జాకీర్, ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డిని కలిసిన బ్యాంబో క్లస్టర్ సభ్యులు

**– క్లస్టర్ బలోపేతానికి సహకరిస్తానన్న రఘురాం రెడ్డి**

చంద్రుగొండ, సూర్య (మేజర్న్యూస్) – ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ని చంద్రుగొండ బాంబో క్లస్టర్ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు రఘురాంరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాంబో క్లస్టర్ సభ్యులు వాళ్లు చేపడుతున్న ఉత్పత్తుల గురించి రఘురాం రెడ్డికి వివరించారు. చంద్రుగొండ క్లస్టర్ ద్వారా నాలుగు మండలాల్లోని 1000 మందికి జీవనోపాధి కలిగిస్తున్నామని. త్వరలో క్లస్టర్ మరింత అభివృద్ధి పరిచి సుమారు 6 మండలాలకు విస్తరించి 2000 మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కావున క్లస్టర్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రఘురాం రెడ్డి ఆదివాసీల అభ్యున్నతి కోసం పోరాడుతున్న క్లస్టర్ సభ్యులను అభినందించారు. కంపెనీ బలోపేతానికి తనవంతు కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బొర్రా సురేష్, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, బోడ శ్రీను, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బన్నె నాగరాజు, అకౌంటెంట్ ఒర్సు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఆదివారం మోరంపల్లి బంజర్ గ్రామం లో జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగినటువంటి ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 250 మంది రోగులకు డాక్టర్లు షుగర్ ,బీపీ ,ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి కిమ్స్ హాస్పిటల్స్ యజమాన్యాన్ని మోరంపల్లి బంజర్ పరిసర ప్రాంత ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ నిర్వాహకులు భీమ్ రెడ్డి బాబు రెడ్డి ,చావా శివరామకృష్ణ హాస్పటల్ సిబ్బంది మార్కెటింగ్ టీం తదితరులు పాల్గొన్నారు.

# మహాసభను జయప్రదం చేయండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – ఈనెల 21న ఇల్లందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్టియు) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు, గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. మహాసభ విజయవంతం కై ఆదివారం మండల కేంద్రంలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సంక్షేమ బోర్డు లేకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోటర్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు, అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని దీనితో డ్రైవర్ల పరిస్థితి అగోమ్య గోచరంగా మారిందన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 21న పోరాటాలకు పురిటి గడ్డయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో మహాసభ జరగనున్నదని ఈ సభకు ఆటో,మోటార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు, జిల్లా నాయకులు డి. నూనేశ్వరరావు,రేసు అంజయ్య,జగన్, గడ్డం నాగేష్,మెంతిని నాగేష్,ఎస్.కే యాకూబ్,సట్టు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్ననాటి స్మృతులు గుర్తుకొస్తున్నాయి

### 40 ఏళ్ల నాటి స్నేహితుల అపూర్వ కలయిక



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** చిన్ననాటి స్నేహితుల కలయికతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం రంగారావు బంజర్ గ్రామంలో కళకళలాడింది. 40 ఏళ్ల నాటి చిన్ననాటి స్నేహితులుహాపూర్వపు విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలు మధురస్మృతులు గుర్తుకొస్తున్నాయి అంటూ రంగారావు బంజర్ గ్రామంలో సందడి చేశారు.హాపెనుబల్లి మండలంహూఎం బంజర్హాజిల్లా పరిషత్ పాఠశాలలో 1984 – 85 పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు రంగారావు బంజరు గ్రామంలోని సోమరాజు సీతారామారావు స్వగృహంలో ఏర్పాటుచేసిన అపూర్వ పూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం వారు అత్యంత ఆనందభరితంగా గడిపారు. మిత్రులందరికీ ఒక చోట కలుసుకొని నిత్యజీవితంలో వారు కొనసాగిస్తున్న వ్యక్తిగత ఆలోచనలను పంచుకొని సమాజానికి తమ వంతు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, ఆచంట శ్రీనివాసరావు, మిట్టపల్లి జనార్ధన్ కాటినేని శ్రీనివాసరావు జోనబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మునిసిపల్ ఆర్ఐ మృతి

### దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతా జయకర్, కమిషనర్ రఫీ అల్లాహ్



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** గుండెపోటుతో మధిర మున్సిపాలిటీలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఆర్ఐ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలలో కెళ్ళితే ఖమ్మం పట్టణానికి చెందిన కందుకూరి రాము ఖమ్మం కార్పొరేషన్ లో బిల్ కలెక్టర్గా పనిచేస్తూ డిప్యూటేషన్ పై మధిర మున్సిపాలిటీలో ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం నాడు గుండెపోటు తో ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్లో మరణించారు. కందుకూరి రాముకి ఒక పాప ఒక బాబు ఉన్నారు. రాము మరణం పట్ల మధిర మున్సిపల్ చైర్పర్సన్ లతాజయకర్ కమిషనర్ మరియు సిబ్బంది దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు

### బీసీ నేత నారాయణవరపు శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కుర్చీలు వితరణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జులై 14 :** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ జన్మదిన వేడుకల సందర్భంగా సత్తుపల్లి లోని మసీదు రోడ్డు లో గల అంగనవాడి కేంద్రంలో చదువుకుంటున్న బాలబాలికలకు కుర్చీలను వితరణ చేశారు . ఆదివారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారి దంపతులు శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా,డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ మా గత అసెంబ్లీ ఎన్నికల్లో మా విజయానికి నారాయణవరపు శ్రీనివాస్ ప్రధాన కీలక పాత్ర పోషించారని, అతనికి ఎన్ని ఆటుపోట్లు ఎదురు వచ్చినప్పటికీ కూడా మాతో కలిసి ముందుకు సాగారని , రానున్న రోజుల్లో ఎటువంటి అవకాశం వచ్చిన నారాయణవరపు శ్రీనివాస్ కు సముచిత స్థానాన్ని తప్పకుండా కల్పిస్తానని ఆయన భరోసా కల్పించారు . అనంతరం బీసీ నేత నారాయణ వరపు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆ సంఘ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తెళ్ళ రమేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు పరిమి భరత్ ,మహిళ విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు తోట సుజలా రాణి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులుతో పాటు గా పెద్ద ఎత్తున ఐదు మండలాల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# "సాయిబాబా"కు అభిషేకాలు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా లోని సాయి నగర్ లో వున్న సాయి మందిరం లో కొన సాగుతున్న గురు పౌర్ణమి వేడుకల లో భాగంగా 4 వ రోజు ఆదివారం మందిరం లో తేనే ఆవు నెయ్యి తో ఘనంగా నిర్వహించారు. మందిరం లో సాయి చాలీసా విష్ణు సహస్రనామం భజన కార్యక్రమం నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం వైరా పట్టణంలో మాల ధారణ భక్తులు నూకల అనపూర్ణ మాదినేని దుర్గా ప్రసాద్ రంగా వాసవి సునీత గజ్జల కృష్ణ మూర్తి మిట్టపల్లి నరసింహారావు రాయల బాబు బాబా వారి చిత్రపటము తో నగర సంకీర్తన నిర్వహించారు. సోమవారం సాయిబాబాకకు బస్మాభిషేకం పంచదారతో బాబా కు అభిషేకం బ్రహ్మ సూత్ర భవాని శంకరస్వామి వారికీ మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం అన్నాభిషేకం వుంటాయని అని నిర్వహకులు తెలి పారు. మందిర కార్యక్రమాల్లో మందిరకమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరావు కోశాధికారి లగడపాటి బోసు మాదినేని దుర్గా ప్రసాద్ నల్లమోతు వెంకటేశ్వరరావు చిట్యాల పుల్లయ్య కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వజినేపల్లి కోటేశ్వరరావుఅధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1980ు1981 పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 43 సంవత్సరముల తర్వాత అపురూప సమ్మేళనం శబరి ఫంక్షన్ హాల్ వైరా యందు నిర్వహించడంజరిగింది. ఈ యొక్క ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ కొప్పు రావూరి వెంకటకృష్ణ. మాజీ మండల పరిషత్ అధ్యక్షులుకట్టాకృష్ణార్జున రావు. మరియు వారితో పాటు చదివిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యొక్క సమ్మేళన కార్యక్రమంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోధించిన గురువులు మిట్టపల్లి పుల్లారావు. కృష్ణయ్య సూరి. చల్లా కృష్ణారావు. సిహెచ్ మందయ్య మాస్టర్లకు పూలమాల శాలువాతో ఘనముగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరు వారు చదువుకున్నప్పుడు గత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని నెమరు వేయడం జరిగినది. తదుపరివారు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు హరితహారం మొక్కలు నాటడం జరిగినది అనంతరం మహిళ విద్యార్థినిలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం జయప్రదం చేయుటకు రాయల నాగేశ్వరరావు. లగడపాటి నెహ్రూ. ఊరుకొండ శ్రీనివాసరావు అనుమోలుశ్రీనివాసరావు. కొత్తాశ్రీనివాసరావు. దార్నవెంకట కృష్ణారావు. ఓర్సు శ్రీనివాసరావు. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బూర్జువా, కమ్యూనిస్టు రాజకీయాలపై ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకురావాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** బూర్జువా, కమ్యూనిస్టు రాజకీయాలపై ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకురావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు లోనే శ్రీరస్తు ఫంక్షన్ హాలు నందు సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజకీయ శిక్షణ తరగతులను పోతినేని సుదర్శన్ రావు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై అవగాహన కల్పించేందుకే ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల వలన దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ప్రస్తుతం, వర్తమాన రాజకీయాలపై అవగాహన లేకుండా కమ్యూనిస్టు రాజకీయాలు చేయలేమన్నారు. రాజకీయ సిద్ధాంతం లేకుండా కమ్యూనిస్టులు ముందుకు పోలేరన్నారు. ఇటీవల జరిగిన లోకసభ, శాసనసభ ఎన్నికలలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆ పరిణామాలపై కమ్యూనిస్టు కార్యకర్తలు పూర్తి అవగాహన కలిగి ఉండకపోతే కమ్యూనిస్టుగా మనకు నష్టం జరుగుతుందన్నారు. ఈ రెండు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఒక ప్రధానమైన శక్తిగా ఎదిగిందన్నారు. ఎవరు ఊహించని విధంగా ఎనిమిది పార్లమెంటు స్థానాలను గెలిచిందన్నారు. బిజెపి గెలుపు కమ్యూనిస్టు రాజకీయాలకు ప్రమాదకరమన్నారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో అనేక అనూహ్య రాజకీయ పరిణామాలు వేగంగా ముందుకు వెళుతున్నాయన్నారు. వర్తమాన, భవిష్యత్తు రాజకీయాలపై కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు అవగాహన పెంచుకోవాలన్నారు. బూర్జువా రాజకీయాలు రాష్ట్ర ప్రజలకు నష్టం కలిగిస్తాయన్నారు. కమ్యూనిస్టు రాజకీయాలు ప్రజలకు మేలు చేస్తాయన్నారు. ఈ విషయాలపై కమ్యూనిస్టు నాయకులకు, కార్యకర్తలకు అవగాహన లేకపోతే ప్రజలలో అవగాహన కల్పించలేమన్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తు పోరాటాలకు పునాది వేసుకోవడానికి ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల వల్ల కమ్యూనిస్టు అనే వ్యక్తికి రాజకీయంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను క్షేత్రస్థాయిలో కమ్యూనిస్టులు మాత్రమే ప్రజలకు వివరించగలుగుతారన్నారు. మిగతా బూర్జువా రాజకీయ పార్టీలకు అధికారం తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టవన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మతోన్మాద విధానాలతో ముందుకు సాగుతుందని, ఇది దేశ ప్రయోజనాలకు ప్రమాదకరమన్నారు. ఈ ప్రమాదం గురించి ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకురావాల్సిన అవసరం కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, బొంతు రాంబాబు, బుక్య వీరభద్రం, యనమదల విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు జిల్లా ఎకడమిక్ సెల్ సభ్యులు బండారు రమేష్ మధిర మండల నాయకులు శీలం నరసింహారావు, మంద సైదులు, మండవ ఫణీంద్ర కుమారి, అనుమోలు భాస్కరరావు, పాపినేని రామ నరసయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి , కూతుళ్ళ మృతి కేసును ఛేదించిన పోలీసులు

**నిందితుడి అరెస్టు, రిమాండ్ కు తరలింపు**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి రమణమూర్తి**



**ఖమ్మం (సూర్య బ్యూరో) :** ఖమ్మం అర్బన్ మండలం మంచుకొండ, హర్యాతండా గ్రామాల మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన బోడ కుమారి (భర్త ప్రవీణ్), ఆమె కూతుళ్ళు అయిన బోడ కుషిక బోడ కృతిక కేసు విషయంలో, సునీల్ దత్, ఐపిఎస్, పోలీసు కమిషనర్ ఖమ్మం ఆదేశాల మేరకు, ఎస్.వి.రమణ మూర్తి ఏసీపీ ఖమ్మం టౌన్ నేతృత్వంలో, టి. శ్రీహరి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, రఘునాధపాలెం, రెండు బృందాలుగా ఏర్పడి. కేసును చేదించగా ఈ క్రింద తెలుపబడిన వాస్తవాలు వెలుగు లోకి వచ్చినట్లు ఏసీపీ రామణమూర్తి తెలిపారు. ఆదివారం రఘునాథ పాలెం మండల పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఏ సిపి వివరాలు వెల్లడించారు. నేరస్థుడైన బోడా ప్రవీణ్ తండ్రి మత్రు, వయసు: 32 సంవత్స రాలు, కులం: లంబాడ, వృత్తి ఫిజియోథెరపీ , బావొజి తండా గ్రామం హైదరాబాద్ లో గల జర్మన్ టేన్ ఆసుపత్రి నందు యనిస్తీసియన్ గా పనిచేసుకుంటూ, అదే ఆసుపత్రి తన తోపాటుగా నర్స్ గా పనిచేస్తున్న కేరళకు చెందిన సోనీ ఫ్రాన్సిస్ అను అమ్మాయితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని,ఇట్టి విషయం తెలుసుకొన్న నేరస్తుని భార్య బోడ కుమారి (మృతురాలు అడిగి నందుకు గాను, వీరి అక్రమ సంబంధంకు తన భార్య పిల్లలు అడ్డు వస్తునారని, సోనీ వీరిని అడ్డు తొలిగించు కొని వేస్తే, ఇద్దరు ప్రశాంతంగా ఉండవచ్చు నని , సదరు నేరస్థుడైన బోడా ప్రవీణ్ పదకం ప్రకారం ది. 17-5-2024 రోజున హైదరాబాద్ నుండి తన గ్రామంకు కారు లో తన భార్య పిల్లలు తీసుకొని వచ్చాడని తెలిపారు. ది: 28/05/2024 న, తన తో పాటు తెచ్చుకొన్ని డ్రగ్ తీసుకొని ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో తన భార్యతో ఖమ్మం వచ్చి ఖమ్మం లో పని చూసు కొని సాయంత్రం 4 గంటల తరువాత తన భార్య పిల్లల్ని తీసుకొని తన కారు లో తన గ్రామం కి బయలుదేరుతుండగా తన భార్య తనకు బాగా వేడి చేసినది. ఇబ్బందిగా ఉన్నది అని చెప్పగా తాను వెళ్ళే దారిలో జ్యూస్ తాగుదామని, అదే విదంగా నా దగ్గర క్యాల్షియం ఇంజెక్షన్ ఉన్నది అని అది తీసుకుంటే తగ్గి పోతుందని నమ్మించి ఖమ్మం నుండి ఇల్లందు పోయే రోడ్ లో చెరకు రసం త్రాగించి రాము కారులో ఊరుకు బయలుదేరిన అదే విధంగా తనకు శరీరంలో వేడి ఎక్కువగా అవుతుంది అని చెప్పగా సరే అని కొంత దూరం వెళ్ళిన తరువాత ఇంజెక్షన్ ఇస్తాను అని వెనుక పడుకోమని చెప్పి కారు కోయచెలక వైపు మళ్లించి కోయచలక దాటిన తరువాత కొంత దూరం వెళ్ళగా మట్టి రోడ్ రాగా అక్కడ కారు ఆపి తన భార్యకు తన దగ్గర వున్న క్యాల్షియం ఇంజెక్షన్ తో పాటు అప్పటికి తన దగ్గర ఉన్న డ్రగ్ ని కూడా చూపించి ఇది ఇస్తే ఇంకా తొందరగా రిలీఫ్ వస్తుంది అని నమ్మించి తాను డ్రగ్ ను అధిక మోతాదులో తన భార్య కుడి చేతి మణికట్టు పైన ఐ .వి.ద్వారా ఇంజెక్షన్ ఇచ్చి ఆ తరువాత నా భార్య చనిపోయినది అని నిర్ధారించుకొని వెంటనే తన ఇద్దరి పిల్లలను నోరు మూసి ఊపిరి ఆడకుండా చేసి ఒకరి తరువాత ఒకరిని చంపివేశాడని తెలిపారు.. దీనిని రోడ్ ప్రమాదం గా చిత్రీకరించి తన పై ఎలాంటి అనుమానం రాకుండా చేసి కేసును తప్పుదోవ పట్టించి తన పైకి రాకుండా ఉండాలని తాను తన కారు ఏ .పి 39 జే.ఏ 1003 మంచుకొండ దాటిన తరువాత ఎడమ వైపు గా ఉన్న పొదలలోకి తీసుకొని వెళ్ళి చెట్టుకు గ్రుద్ది యాక్సిడెంట్ చిత్రీకరించాడని తెలిపారు.

# ఏరా చెల్లెమ్మా... ఎలా ఉన్నారు..?

**మహిళా కూలీలకు పొంగులేటి ఆప్యాయ పలకరింపు**

**ఎంవీ. పాలెం వద్ద కాన్వాయ్ ఆపి మాటా మంతి**



**ఖమ్మం రూరల్:** " ఏరా చెల్లెమ్మా.. ఎలా ఉన్నారు. పైరు బాగుంది. కలుపు తీస్తున్నారా..?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెం గ్రామం సమీపంలో మహిళా రైతు కూలీలతో ఇలా మాట్లాడారు. ఆరెంపులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనగంపాడు వెళుతూ.. ఇలా రోడ్డు వెంట ఓ పత్తి చేను వద్ద ఆగారు. అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడుతూ.. సాగు ఎలా ఉంది..? సొంత భూమి నా..? కౌలుకు చేస్తున్నారా అంటూ.. ఆరా తీశారు. పిల్లలు ఏం చేస్తున్నారు.. బాగా చదివించండి.. మన ప్రభుత్వంలో అందర్నీ ఆదుకుంటాం.. అంటూ ఆప్యాయంగా భరోసా ఇచ్చారు. సాక్షాత్తూ మంత్రినే తమ వద్దకు వచ్చి ఇలా మాట్లాడటం తో.. ఆ మహిళలు ఎంతో ఆనందించారు.

# ఫుడ్ మెనూసక్రమంగాఅమలుచేయని అధికారుల పై.చర్యలుతీసుకోవాలి

**పి. డి. ఎస్. యూ కమిటీ ఆధ్వర్యంలో బిసి ఆర్ సి ఓ కి వినతి**

**సమస్యల కేరాఫ్ అడ్రస్గాబీసీగురుకులాలు**

**లక్ష్మణ్ పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలంలో ఉన్న బీసీ గర్ల్స్ గురుకులాని సందర్శించడం తో పాటు విద్యార్థులతో సంభాషణ చేయడం ద్వారా అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మరియు గురుకుల లో కనీసం సౌకర్యాలు లేవు అని విద్యార్థులకు చికెన్, మూటన్ మరియు మెనూ కూడా సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడం లేదని వారు. అధికారుల పై మండిపడ్డారు. ఈ సందర్భంగా పి. డి. యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా లో ఉన్న బీసీ గురుకుల లో విద్యార్థులకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తుందని దానికి నిదర్శనమే 800మంది విద్యార్థులకు కేవలం నాలుగు బాత్రూమ్స్ మాత్రమే ఉండటం తో పాటు విద్యార్థులు పలిగిన గచ్చు పై నిద్రించడంతోపాటు తరగతులు కూడా ఉపయోగిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి నేడు ఖమ్మం జిల్లా గురుకుల లో కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ మెనూ ప్రకారం ప్రతి నెలలో చికెన్ 4సార్లు మూటన్ 2సార్లు పెట్టాలి కానీ ఈ గురుకులలో కనీసం నెలలో ఒక్కసారి మాత్రమే మటన్, చికెన్ పేడుతున్నారు మెనూ ఏంటో నాకు తెలియదని గురుకుల టీచర్స్ చెప్తున్న పరిస్థితి నేడు ఈ గురుకుల ప్రిన్సిపాల్ వ్యవస్థలో కనిపిస్తుందని వారు మండి పడ్డారు. విద్యార్థులకు సరిపోనీ బాత్రూమ్స్ లోపలిగిన టాపులతో రూములలో ఫ్యాన్లు లేక విద్యార్థులు అనేక ఇబందులు పడుతున్నా కూడా ఖమ్మం జిల్లా అధికారులు కనీసం స్పందించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. నేడు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లన్నింటికీ సొంత భవనాలు లేవు. ఉన్న సొంత భవనాలు ఉన్నచోట అవన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదు విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరి స్థితులుఏర్పడ్డాయన్నారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాకాలంలో హాస్టల్ భవనాల్లోకి నీరు చేరడం, నిద్రించే గదుల్లో పై పెచ్చులు ఊడిపడుతున్నాయి. క్లాస్ రూంల్లోకి సైతం నీరు చేరుతున్నాయి. చాలా హాస్టల్స్లో టాయిలెట్ల సౌకర్యం నామమాత్రంగానే ఉన్నాయి వర్ష ప్రభావంతో నెర్రెలు బారిన గోడలకు నీటి చెమ్మ వస్తోంది. దీన్ని వెంటనే నియంత్రించకపోతే కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉందిని గురుకులాల్లో నాణ్యమైన భోజనం కలగానే ఉంటోంది. ప్రభుత్వం వెంటనే సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలపై దృష్టిసారించి సొంత భవనాలను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డీమాండ్ చేశారు లేదంటే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో పి. డి. యస్. యూ నాయకులు పృథ్వి, శ్రీను, స్టాలిన్, విద్యార్థుల తల్లీ తండ్రులు భారతమ్మ, సైదామ్మ పాల్గొన్నారు

# జల్లే పల్లి గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండాలన్నదే కిమ్స్ హాస్పిటల్ లక్ష్యం కిమ్స్ హాస్పిటల్ సేవలను కొనియాడిన వక్తలు పొంగులేటి, స్వరాజ్యం-రాఘవరెడ్డి (పిఎస్ఆర్) చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ హాస్పిటల్ సిబ్బందితో తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లే పల్లిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల కిరణ్ కోరిక మేరకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభిం చడం జరిగింది కొద్దిరోజులగా జల్లే పల్లి గ్రామంలో డెంగ్యూ విష జ్వరాలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు ఉచిత వైద్యం మరియు ఉచితంగా మందులు అందించడం జరిగింది అదేవిధంగా మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ షుగర్ కీళ్ల నొప్పులు నడుం నొప్పులు బాధపడుతూ ఉన్న ప్రజలకు వైద్యం అందించడం జరిగింది జల్లేపల్లి గ్రామం తో పాటు సమీప గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి డాక్టర్లు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 1000 మంది ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ధ్యేయంతో తమ ట్రస్ట్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో లో ప్రతి ఒక్కరికి విద్య, ఉపాధి, వైద్య సాయం అందించేందుకే ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ మాట్లాడుతూ.... మానవ సేవే మాధవ సేవ అని, ఇక్కడ ఎవరూ శాశ్వతం కాదని, బ్రతికున్నంత వరకు నలుగురికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. పొంగులేటి, స్వరాజ్యం-రాఘవరెడ్డి (పిఎస్ఆర్) చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు





చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ రావెళ్ళ, జనరల్ మెడిసిన్, డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి, ఆర్థోపెడిక్ సర్జన్ మార్కెటింగ్ మేనేజర్ కాకర్లమూడి అనిల్, మండల ఎంపీపీ బోడ మంగీలాల్, గ్రామ నాయ కులు పోట్ల కిరణ్, మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న మండల యూత్ కాంగ్రెస్ నాయ కులు దూది మెట్ల వెంకట్ దండ్యాల లక్ష్మణ రావు తురక వేణు చింతల వెంకన్న రేఖ ముత్తయ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావు సహకారంతో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో 80 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ మేయర్ పునుకొల్లు నీరజ , తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ఆయా డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ దుద్దుకూరు వెంకటేశ్వరావు, రాపర్తి శరత్, మలీదు జగన్, చామకూర వెంకటేశ్వర్, పల్లెబోయిన చంద్రం, మిక్కిలిని నరేందర్, అంజిరెడ్డి, నాళ్లం సతీష్, జాకీర్, బ్రహ్మారెడ్డి, పాలెంవెంకటరమణ, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పెర ఉపేందర్. బాణాల లక్ష్మణ్, సింగం అంజయ్య. లక్కీ. బొమ్మ ఉదయ్ కుమార్. సీతమ్మ, మరియు అన్ని డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# లక్షలతో నిర్మించారు... లక్షణంగా వదిలేశారు

- నిరుపయోగంగా మధిర మార్కెట్ కమిటీ సబ్ గోడౌన్
- పగిలిపోయిన సబ్ గోడౌన్ రేకులు
- నిరుపయోగంగా మారిన ఫ్లాట్ ఫాం
- పట్టించుకోని మధిర మార్కెట్ కమిటీ అధికారులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ) :** మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో నిర్మించిన సబ్ మార్కెట్ కమిటీ గోడౌన్ అధికారుల ఆదరణ కరువై నిరుపయోగంగా మారింది. గోడౌన్ రేకులు పగిలిపోయి దర్శనమిసన్నాయి. సబ్ గోడౌన్ కు అనుబంధంగా నిర్మించిన ఫ్లాట్ ఫామ్ కూడా నిరుపయోగంగా మారింది. సుమారు 2010లో రూ. 10 లక్షలతో నిర్మించిన సబ్ గోడౌన్, అందమైన ఆర్చి నిరుపయోగంగా మారటం పట్ల రైతుల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బోనకల్ మండల రైతుల డిమాండ్ మేరకు మండల పరిషత్ కార్యాలయం వెనుక సబ్ గోడౌన్ నిర్మాణం కొరకు పది లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులతో సబ్ గోడౌన్ నిర్మాణము, పెద్ద ఎత్తున ఆర్చి ని నిర్మించారు. గోడౌన్ కు సిమెంటు రేకులతో పైకప్పు వేశారు. దీనిని ఆనాటి చీఫ్ విప్ మల్లు భట్టి విక్రమార్క 27 జులై 2010న ప్రారంభించారు. ఈ గోడౌన్ ను కేవలం మూడు నాలుగు సంవత్సరాలు మాత్రమే మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వినియోగించింది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండల వ్యాప్తంగా కొనుగోలు చేసిన మొక్కజొన్నలను, ధాన్యాన్ని ఈ గోడౌన్ లో భద్రపరిచారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సహకార సంఘాల ద్వారా నామమాత్రంగానే మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు సబ్ గోడౌన్ వైపు కన్నెత్తి చూడటం లేదు. సబ్ గోడౌన్ కంటే ముందు ఆనాటి సిపిఎం మధిర ఎమ్మెల్యే కట్ట వెంకట నరసయ్య హయంలో రైతుల సౌకర్యార్థం పంటల కోసం ఫ్లాట్ ఫామ్ కూడా నిర్మించారు. వ్యవసాయ పంటలను ఈ ఫ్లాట్ ఫామ్ పై రైతులు ఆరబెట్టుకునేవారు. ఆ తర్వాత గోడౌన్ నిర్మించారు. గోడౌన్ కు ఏర్పాటుచేసిన సిమెంట్ రేకులు పగిలిపోయి దర్శనమిస్తున్నాయి. వర్షాకాలం సమయంలో గోడౌన్ మొత్తం వర్షంతో నిండిపోతుంది. అయినా మధిర వ్యవసా... పట్టించుకోవటం లేదని ... వ్యక్తం అవుతుంది. గోడౌ... వచ్చాయి. ఈ గోడౌన్ ని... నాసిరకంగా నిర్మాణం చే... కూడా ప్రచురించింది. ... అధికారులు స్పందించి, ... కుమ్మక్కైనట్లు ఆనాడు ఆరో... కాంట్రాక్టర్ గోడౌన్ నిర్మా... నిర్మించిన కేవలం 14 సంవత్సరాల వ్యవధిలోనే సిమెంట్ రేకులు పగిలిపోవడం, గోడౌన్ గోడలు పగుళ్లు ఇవ్వటంతో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు వినియోగించుకోకుండా వదిలేశారు. దీంతో గోడౌన్ నిరుపయోగంగా మారిపోయింది. రూ.10 లక్షల రూపాయలతో నిర్మించిన సబ్ గోడౌన్ పై మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు వెంటనే స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని మండల రైతాంగం కోరుతున్నారు. ఎన్నో ఆశలతో మండల కేంద్రంలో రైతాంగం కోసం నిర్మించిన సబ్ గోడౌన్ నిరుపయోగంగా ఉండటం పట్ల రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది.









అనునిత్యం వెలువడే
నేటి దినపత్రిక సూర్య పత్రికలో
వర్కింగ్ జర్నలిస్ట్‌లుగా పనిచేయుటకు ఈ క్రింది
మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
1, సత్తుపల్లి ఆర్సీ , 2, సత్తుపల్లి రూరల్, 3, వేంసూర్
ఆశక్తి కలిగినవారు ఈ నెంబర్లను సంప్రదించండి.
9182039525::9010784755.


# మహిళా కండక్టర్ పై ప్రయాణికురాలు దాడి



## వైరా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరాలో ఆర్టీసీ మహిళా కండక్టర్ పై ప్రయాణికురాలు దాడి చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. భద్రాచలం ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ పి విజయలక్ష్మి పై ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లుకు చెందిన సిహెచ్ అరుణ అనే మహిళా ప్రయాణికురాలు దాడి చేసిన సంఘటనపై వైరా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం నుంచి ఖమ్మం వస్తున్న ఆర్టీసీ బస్సు లో సుజాతనగర్ లో అరుణ ఆమె భర్త వైరా వచ్చేందుకు బస్సు ఎక్కారు వారిద్దరికీ భర్త టికెట్ తీసుకున్నారు. చుంచుపల్లి లోని ఓ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తమ కుమారుని వద్దకు అరుణ ఆమె భర్త వెళ్లి వస్తున్నారు. వైరా మండలంలోని స్టేజ్ వినుపాక గ్రామానికి సమీపంలో ఉన్న డాన్ బోస్కో స్కూల్లో చదువుతున్న తమ చిన్న కుమారుడు వద్దకు వెళ్లడానికి అరుణ భర్త రిక్వెస్ట్ మేరకు అక్కడ బస్సు ఆపడంతో ఆయన దిగి వెళ్ళిపోయాడు. అయితే అరుణకు సంబంధించిన టికెట్ కూడా ఆమె భర్త వద్ద ఉంది. ఆమె వద్ద టికెట్ లేకుండా వైరా వస్తుండగా ఈ విషయమై కండక్టర్ విజయలక్ష్మి ఆమెను ప్రశ్నించింది ఆ సమయం లో వారి రువురికి వాగ్వివాదం జరిగింది. టికెట్ లేకుండా ప్రయాణిస్తే తమ ఉద్యోగాలు పోతాయి కండక్టర్ తెలిపింది. దీంతో కండక్టర్ ను దుర్భాషలాడుతూ అరుణ దాడి చేసింది కండక్టర్ ఫిర్యాదు మేరకు వైరా ఏఎస్ఐ డి. వెంకట్ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల ఆరోగ్య భద్రత ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**పాలేరు నియోజకవర్గ పరిధిలో 132 మందికి రూ:32,66,500 సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం/కూసుమంచి(సూర్యబ్యూరో) :** పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తు న్నామని మంత్రి తెలిపారు. ఇంకా మెరుగైన చికిత్స



కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్, ఆర్డిఓ గణేష్, కూసుమంచి, తిరుమలాయ పాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి తహసీల్దార్లు ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై విఎం బంజర్ ఎస్ఐ దాడి

**8 మంది పేకాట రాయుళ్ల పై కేసు నమోదు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** విఎం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ తన సిబంది తో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఐ పేకాట స్తావరం పై దాడి చేశారు. మండాలపాడు గ్రామానికి చెందిన 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 4,200 వేలు నగదుని స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దాతృత్వం చాటిన జవ్వాది కుటుంబీకులు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– సమాజ సేవలో మేము సైతం అంటూ చర్ల మండలంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయమందించే జవ్వాది కుటుంబ సభ్యులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మారుమూల గ్రామాలలోని ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా సేవలందిస్తున్న వనవాసి కళ్యాణ పరిషత్ సంస్థకు లక్షల రూపాయల విలువ గల స్థలం విరాళంగా ఇచ్చి తమ సహృదయతను చాటుకున్నారు. చర్ల మండల కేంద్రంలోని వనవాసి కళ్యాణ పరిషత్ కు చర్ల కు చెందిన జవ్వాది కోదండ రాంబాబు, సుమతి రామ్ దంపతులు రూ 30 లక్షల విలువగల పది సెంట్ల భూమిని ఆయన సోదరుడు జవ్వాది జయకుమార్ చేతుల మీదుగా ఆదివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, వారిని దేశ భక్తిపరులుగా తీర్చిదిద్దే ఉన్నతమైన లక్ష్యంతో పని చేస్తున్న వనవాసి కళ్యాణ పరిషత్ సేవలకు ముగ్ధులై సంస్థ భవిష్యత్తు అవసరాల కోసం తమ తల్లిదండ్రులు జవ్వాది నారాయణమూర్తి, జయలక్ష్మిల జ్ఞాపకార్థం భూమిని వితరణగా ఇచ్చామని తెలిపారు. చర్ల లోనే పుట్టి ఇక్కడే చదివి ఉద్యోగరీత్యా గుంటూరులో స్థిరపడినా ఈ ప్రాంతాన్ని మరువలేనని అన్నారు. తమ కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తనవంతుగా తోడ్పాటు అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ దక్షిణ క్షేత్ర సంఘటన మంత్రి శివరామకృష్ణ, తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ఆంజనేయులు మాట్లాడుతూ ధనం అందరి దగ్గరా ఉంటుందని దాతృత్వం కొందరి దగ్గర మాత్రమే ఉంటుందని అన్నారు. దాతల ఆశయానికి అనుగుణంగా వారు ఇచ్చిన స్థలంలో త్వరలోనే పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంతో పాటు కంప్యూటర్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలోనే బాలికలకు కూడా ప్రత్యేక వసతి గృహం నెలకొల్పి విద్యను అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ బాధ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత మహిళా కార్యకారిణి పెద్దాడ ఆశాలత, జవ్వాది రవికుమార్, జవ్వాది మురళీకృష్ణ, శ్రీకాంత్, పూర్ణిమ, శ్రీనివాస్, వనవాసి ప్రతినిధులు కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, బంద స్వరూప గోగికార్ రామలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది శోభన్, ప్రసన్న, కోరం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న 23 వ వార్డు ప్రజల మంచినీటి కష్టాలు





కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు కుమ్మరివాడ ఏరియా ప్రజల మంచినీటి కష్టాలు తీరాయి. 23వ వార్డు కూలీ లైన్ లో కుమ్మరి వాడ ఏరియా, లక్ష్మీ దుర్గ స్వీట్ కొట్టు ఏరియాల లో మున్సిపాలిటీ నిధుల నుండి మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన నూతన బోర్ల ను కౌన్సిలర్ వై .శ్రీనివాస్ రెడ్డి ట్రైల్ రన్ ద్వారా ప్రారంభించి నీటిని పంపింగ్ చేయటం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక కృషితో మంచినీటి పరిష్కారం కోసం నిధులు మంజూరు కావటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ మంత్రులు,ఎమ్మెల్యే కృషితో త్వరలోనే రూ 124 కోట్లతో నిర్మించే మంచినీటి పథకం ద్వారా కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజల మంచినీటి కష్టాలు పూర్తిగా తొలుగుతాయని, ఈ పనులను త్వరగా పూర్తి చేసి ప్రతిరోజు టైం ప్రకారంగా కొత్తగూడెం ప్రజలకు మంచినీళ్లు అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం, వార్డు అభివృద్ధి కోసం, నిరంతరం కృషిచేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని వార్డు ప్రజలు పెద్దలు అభినందించారు.

## చారీ పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన యూనియన్ నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో పీవీకే 5లో యాక్టింగ్ మ్యాన్ వే క్లర్క్‌గా 35 సంవత్సరాలు విధులు నిర్వహించి గత ఐదు సంవత్సరాల క్రితం పదవి విరమణ పొందిన ఏ కె చారి అనారోగ్యంతో స్వర్గస్తులు కావడం జరిగినది. ఏ కె చారి ఇంటికి వెళ్లి అన్ని యూనియన్ ల నాయకులు నివాళులు అర్పించడం జరిగినది. నివాళులు అర్పించిన వారు టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, హమీద్, బోయపాటి నాగేశ్వరావు,వీరయ్య, ప్రతాపరెడ్డి, ఐఎన్ టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, చిలక రాజయ్య, భీముడు, గౌస్, కొప్పుల కుమార్, సి ఐ టీ యు నుండి విజయగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### కనకాచారి పార్థివ దేహానికి నివాళులర్పించిన షాబీర్ పాషా

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ,ఏఐటియుసి నాయకుడు ఆలేటి కనకాచారి మరణ వార్త తెలుసుకొని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన ఆలేటి రాజు ను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, తమ్మ సత్తి, బాబురావు, కామ్ పెల్లి దుర్గయ్య ,యన్ వీరయ్య, మార్తమ్మ తదితరులు ఉన్నారు.



## చాపలు అమ్మకాల్లో దగా......





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కిన్నెరసాని పరిసర ప్రాంతాలు వాగులు వంకలు పొంగిపొరలించడంతో కిన్నెరసాని డ్యాం నుంచి చాపలు ఎగువన కొత్త నీరు చేరడంతో చాపలు పైకి ఎక్కడం జరుగుతుంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో.. కిన్నెరసాని నుండి చాపలు దొరుకుతున్నాయి. ఇదే అదునుగా చూసి.. మండలంలోని రేగళ్ల క్రాస్ రోడ్ వద్ద కొంతకాలంగా చాపలను ప్రతి ఆదివారము తో పాటు అప్పుడప్పుడు కిన్నెరసారీ నుండి తెచ్చిన చాపలంటూ కొనుగోలుదారులకు కుచ్చుటోపి పెడుతున్నారు.. కిన్నెరసాని లో దొరికిన చాపలు తెల్లగా ఉండడము అలాగే మెరుపు కలర్తో ఉంటుంది. కానీ చాపల వ్యాపారులు కొందరు బయట నుండి చాపలు తెచ్చి.. కిన్నెరసాని చాపలే అంటూ.. కొనుగోలుదారులను మోసం చేయడంతో పాటు కేజీకి రూ 50లు అదనంగా తీసుకుంటున్నారు.. ఇక్కడే కొందరు చాపలు విక్రయించేవాళ్లు కిన్నెరసాని నుండి తెచ్చిన చాపకి రూ 250లు కేజీ చొప్పున విక్రయిస్తున్నారు.కిన్నెరసాని చాప గురించి తెలిసిన వారు కిన్నెరసాని చాపనే కొంటున్నారు.కిన్నెరసాన్ని చాపను తెలుసుకోలేని వాళ్ళు బయట దొరుకుతున్న చాపలను కిన్నెరసాన్ని చాపలు లాగానే కొనుగోలు చేస్తున్నారు.ఇటీవల ఎక్కడపడితే అక్కడ చాపలు మార్కెట్ లాగా ఏర్పాటు చేసి జనాల్ని అడ్డంగా దోచుకుంటున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. ఇటువంటి వాటిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని వినియోగదారులకు న్యాయం జరగాలని కోరుతున్నారు.

# ఎంపీ ని సన్మానించిన ఐఎన్‌టీయుసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) – ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి మొదటిసారి ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేయడానికి కొత్తగూడెం కు విచ్చేసిన సందర్భంగా ఐఎన్‌టీయుసి నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ రెన్యూవేషన్ పనులను పరిశీలించి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ సమస్యలపై కార్యకర్తలు ప్రజలతో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ త్యాగరాజ,.కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, భీముడు, సైమన్, విప్లవ రెడ్డి, గౌస్, చిలక రాజయ్య, చెనిగరపు కుమార్ స్వామి, మల్లారపు కొమరయ్య, జి సీతారాం, కొప్పుల కుమార్, భాను కమల్, నాగుల శంకర్, ఎం ఎ సవీర్, నరసింహ, బోలె,శంకర్ , పాషా ,సంపత్ , రాము,మోహన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# కోళ్లపై కక్ష ఎందుకు..?

**-పదుల సంఖ్యలో కోళ్ల మరణాలకు కారకులు ఎవరు..?**
**-పంచాయతీ అధికారులు కారకులపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు.**
**-పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితులు.**

లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- కోళ్లపై కక్ష గట్టి విషం పెట్టి చంపిన వైనం లక్ష్మీదేవి పల్లి మండలం బొజ్జలగూడెం పంచాయతీలోని తిప్పగుట్ట గ్రామంలో చోటు జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు పెంపుడు కోళ్లకు విషం పెట్టి చంపారంటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో కోళ్లు మృతి చెందినట్లు వారు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఇతర పశు వులు వాటిని సేవించి ఉంటే మృత్యువాత పడడం జరిగేది అంటూ వారు ఆరోపిస్తున్నారు. వీటి మరణాలకు కారకులపైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను గ్రామస్థులు కోరారు అదే విధంగా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో కూడా పిర్యాదు నమోదు చేసినట్లు బాధితులు తెలిపారు.





## హుసేన్ నాయక్ ను సన్మానించిన బిఎంఎస్ నేతలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- జాతీయ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ హుస్సైన్ నాయక్ ను బిఎంఎస్ అనుబంధ ఏ బి కే ఎం ఎస్ జాతీయా కార్యదర్శి పి. మాధవ నాయక్ సన్మానించారు.శనివారం కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో ఆయన్ను కోలుకొని సింగరేణి కి సంభందించి అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సింగరేణి బిఎంఎస్ పదాధికారులు పి. మాధవ నాయక్, జీవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరము పాల్వంచలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుందర్, రామ్ సింగ్, ఠాగూర్ పల్లి ప్రకాష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయానికి స్వైరో ఫ్యాన్

**-బహుకరించిన వసుంధర జ్యూయలరీస్ యజమాని సంకా రామారావు**
**- ప్రారంభించిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)- మండల పరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)కి భక్తుల సౌకర్యార్థం పాల్వంచకు చెందిన వసుంధర జ్యూయలరీస్ యజమాని, దేవస్థాన మాజీ ధర్మకర్త సంకా వెంకటరామారావు సుమారు రూ.1లక్ష 70,వేలు విలువ గల స్పైరోఫ్యాన్ను అందచేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని స్పైరోఫ్యాన్ను ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, దేవస్థాన మాజీ అధ్యక్షులు మహిపతి రామలింగం, మాజీ డైరెక్టర్లు ఎస్వీఆర్.కె.ఆచార్యులు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతుందని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మీనమేషాలు లెక్కపెట్టకుండా బేషరతుగా అమలుకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కేచ్చల రంగయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించి, వారు మాట్లాడారు రైతు రుణమాఫీ పెంచి ఇస్తామని, పెన్షన్లు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ డబ్బులు బెడ్ రూమ్, ఇల్లు ఉచిత వైద్యం ఉచిత విద్య తదితర హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న మండల కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని అదేవిధంగా ఈనెల 29న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, నాయిని రాజు, జాటోత్ కృష్ణ, చంద్ర అరుణ, అమర్లపూడి రాము, నూప భాస్కర్, కల్పన, గోకినపల్లి ప్రభాకర్, మధుసూదన్ రెడ్డి, మాచర్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశంగా వ్యవహరించిన ఎన్ డిప ప్రభుత్వం

-పార్లమెంట్ సమావేశాలు సైతం అంతంత మాత్రమే
-ఏడాదిలో 135 రోజులు జరగాల్సిన సమావేశాలు 55 రోజులు జరిగాయి
-ఇండియా కూటమి బలంగా ఉంది...
ఎన్ డిప ఆటలు సాగవు
- విలేకర్ల సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డి





చుంచుపల్లి,సూర్య(మేయర్ న్యూస్) - కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం గత పార్లమెంట్ సమావేశాలు సక్రమంగా నిర్వహించలేదని, నిరంకుశ వైఖరి అవలంభించిందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి వ్యాఖ్యనించారు. ఆదివారం స్థానిక భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్నఅభివృద్ధి పనులను పరిశీలించిన అయన ఇక్కడి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎన్‌డిఏ కూటమి బలంగా ఉందని నెపంతో ఏడాదిలో 135 రోజులు జరగాల్సిన సమావేశాలు కేవలం 55 రోజులు మాత్రమే నిర్వహించి మామ అనిపించారన్నారు. అదే పూర్తిస్థాయిలో పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తే దేశం ఎదురుకొంటున్న అనేక సమస్యల పై కృహార్చలు జరిగే అవకాశాలు ఉండేవన్నారు. అయితే 18వ పార్లమెంట్ లో ఇండియా కూటమి బలంగా ఉండటం వల్ల పార్లమెంట్ సమావేశాలు సైతం సక్రమంగా జరుగుతాయన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తనకు కొత్తగూడెం నియోజకవర్గంలో 75 వేల ఓట్ల మెజారిటీని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిపించినందుకు పాదాభివందనాలు తెలిపారు. ప్రజలకు తన శక్తివంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, గోపాల్ రావు, కోనేరు సత్యనారాయణ, జేవిఎస్ చౌదరి, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, ఆకునూరి, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, మసూద్,రావి రాంబాబు, ఐఎన్టియూసి నాయకులు ఎండి. రాజాక్, పితంబరం, సోమిరెడ్డి, విప్లవ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎంపీ రామసహాయం



పాల్వంచరూరల్, సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ని ఖమ్మం ఎంపి రామసహాయం రాఘురాంరెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, వేదపండితులు, అర్చకులు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందచేశారు. వీరి వెంట డిసిఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కోనేరు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మాజీ జెడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, దేవస్థాన మాజీ అధ్యక్షులు మహిపతి రామలింగం, మాజీ డైరెక్టర్లు ఎస్.వి.ఆర్కె.ఆచార్యులు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోత్వాల శ్రీనివాసరావు ను కలసిన మండల నాయకులు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన కత్వాల శ్రీనివాసరావును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ పట్టణంలోని కత్వాల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ కత్వాల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చిన్న శెట్టి యుగంధర్ మాట్లాడుతూ రాబోవుకాలంలో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశలో చేపట్టిన పదవి బాధ్యతలను ప్రజాసేవలో గడిపి ప్రజలకు సేవ చేసే దిశలో భవిష్యత్తు సాగాలని కోరారు డైరెక్టర్ కత్వాల శ్రీనివాసరావును కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ చిన్న శెట్టి సత్యనారాయణ, పానకాల సత్యనారాయణ,, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధులపై కనికరం చూపండి

-ఆసరా సొమ్మును తిరిగి చెల్లించాలనే విధానాన్ని పునరాలోచనచేయాలి
-వృద్ధుల పెన్షన్ తిరిగి చెల్లించాలనే ఉత్తర్వులను రద్దు పరచుకోవాలి



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీ వ్యాప్తంగా 42 మందికి ఇతర పెన్షన్ పొందుతూ 2017 నుండి ఆసరా పెన్షన్ పొంది న వృద్ధులు వితంతువులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ రూ 2000 లని వారు వాడుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని వృద్ధులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పునరాలోచించేసి, ఆ ఉత్తర్వులను రద్దు పరచుకోవాలని 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి ,ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కొంతమంది వృద్ధులు వితంతులు ఒక పెన్షన్ ఉండి రెండవ ఆసరా పెన్షన్ పొందుతున్నవారు ఇప్పటివరకు వారు వాడుకున్న రూ 1,72,900 పైచిలకల సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులతో వృద్ధులు, వితంతులు మానసిక ఆందోళన గురవుతున్నారని మునిగడప ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు ,వితంతువులు వారి కుటుంబ అవసరాల రిత్య, బిపి ,షుగర్ తదితర జబ్బులకు వచ్చిన రెండు వేల రూపాయలు ఖర్చు చేసుకున్నారని తిరిగి అలాంటి పేద,మధ్యతరగతి వారు డబ్బులు చెల్లించమంటే ఎలా చెల్లిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో కొంతమంది రెండో పెన్షన్ వద్దని స్వచ్ఛందంగానే గత కొన్ని నెలల నుండి పెన్షన్ తీసుకోవడం మానేశారని, కానీ వారు ఇప్పుడు గతంలో వాడుకున్న సొమ్ము మొత్తం తిరిగి చెల్లించాలని ఉత్తర్వులు అందించడంతో వారు ఆందోళన చెందుతున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ,జిల్లా అధికారులు ఇచ్చిన ఉత్తర్వులపై పునర్ పరిశీలన చేసి ఉత్తర్వులను రద్దుచేసి వృద్ధులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జూనియర్ మైనింగ్ ఇంజనీర్ పోస్ట్ ల అభ్యర్ధులకు వ్రాత పరీక్ష

### పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిఎం ధీక్షితులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ లో ఖాళీగా ఉన్న జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటి) టి,ఎస్ గ్రేడ్-సి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాన్ని జిఎం సెక్యూరిటీ,పర్సనల్ ఐఆర్,పిఎం బి.ఆర్. ధీక్షితులు సందర్శించి పరీక్షా విధానాన్ని పరిశీలించారు. 100" ఖాళీలకు గాను అర్హులైన '375' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '361' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని జిఎం తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, డిజిఎం (పర్సనల్) పి.వేణు గోపాల రావు, డిజిఎం(విజిలెన్స్) వి.ఎన్.వి.ఎస్.ఆర్. శాస్త్రి, విజిలెన్స్ ఆఫీసర్ పివిఎస్. శాస్త్రి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.